

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 27 జులై 2025

పేజీలు 11




### జాతీయ రోడ్ల నిర్మాణాల్లో పచ్చదనం ఉండే విధంగా ప్రణాళిక

## అమలు చేయాలి

– కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్

వివరాలు 8లో..




### నేటి నుండి ఆగస్టు 1 వరకు నిర్వహించనున్న డిపార్ట్‌మెంటల్

## పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి జిల్లాలో హాజరుకానున్న 3654 అభ్యర్థులు

జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు

వివరాలు 4లో..



### పి4 లో భాగంగా బంగారు కుటుంబాలను

## దత్తతకు తీసుకోవాలని విజ్ఞప్తి

కమిషనర్ శ్రీనివాసరావు

వివరాలు 2లో..




- ఎస్వీ జూనియర్ కళాశాలలో అస్తవ్యస్థంగా స్పాట్ అడ్మిషన్లు
- సీట్లు ఉన్నా విద్యార్థులను వెనక్కి పంపిన ప్రిన్సిపల్
- కటాఫ్ తో మిగిలిపోయిన 150 సీట్లు
- అర్థం కాని పరిస్థితిలో విద్యార్థులు
- ఆవేదనను దిగమింగుకొని వెనుదిరిగిన తల్లిదండ్రులు

# సీట్లు గోల్మాల్ గోవిందా..!

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు కొనసాగిన స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ అస్థవ్యస్థంగా ముగిసింది. రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో సుదూర ప్రాంతాల నుంచి హాజరైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు నిరాశే మిగిలింది. కళాశాలలో ఎంపీసీ గ్రూప్ మినహా మిగిలిన అన్ని గ్రూప్లలో ఖాళీలు ఉన్నాయంటూ డిస్ప్లే బోర్డులో స్పష్టంగా వివరాలు తెలుస్తోంది. కానీ టీటీడీ అధికారుల ఆదేశాల ప్రకారం 400పైబడి మార్కులు సాధించిన వారికి మాత్రమే సీట్లు అంటూ హల్చల్ చేశారు. సీట్ల భర్తీ విషయంలో కళాశాల ప్రిన్సిపల్ టీటీడీ అధికారులపై నెపం మోపి తాను తప్పించుకున్నట్లు వ్యవహరించారు.

2లో..

### ఎస్వీ జూనియర్ కళాశాలలో మిగిలిన సీట్ల వివరాలు

| కోర్సు | మీడియం | సీట్లు |
|---|---|---|
| ఎంపీసీ | నిల్ | |
| ఎంఈసీ | (ఇంగ్లీషు మీడియం) | 15 |
| బైపీసీ | (ఇంగ్లీషు మీడియం) | 16 |
| సీఈఃఎ | (ఇంగ్లీషు మీడియం) | 40 |
| హెచ్ఐసీ | (ఇంగ్లీషు మీడియం) | 40 |
| సీఈసీ | (తెలుగు మీడియం) | 53 |
| హెచ్ఐసీ | (తెలుగు మీడియం) | 60 |




# పి4పై అవగాహన కల్పించాలి

- సర్పంచ్ పి.యన్.లక్ష్మమ్మ
- మాజీ ఏ.యం.సి చైర్మన్ రామచంద్ర నాయుడు




**వి.కోట, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట ప్రజల మధ్యలో పి4 గ్రామసభలు జరగాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పి.యన్. లక్ష్మమ్మ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం వి.కోట మేజర్ గ్రామపంచాయతీ సచివాలయంలో పి4 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గంలోని నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకు వచ్చి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే పి4 కార్యక్రమం లక్ష్యమని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు మాట్లాడుతూ బంగారు కుటుంబాలను మార్గదర్శితో సమన్వయం చేయాలన్నారు. కుటుంబంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే బంగారు కుటుంబాలు ఎంపిక చేశామని, ఎంపికైన జాబితాలను ఆయా గ్రామ సచివాలయ, మండల స్థాయిలో ప్రదర్శించాలని తెలిపారు. తేదేపా మండల అధ్యక్షుడు ఎ.యం. రంగనాథ్ మాట్లాడుతూ గ్రామసభలను నిర్వహించి ఆ జాబితాలో అభ్యంతరాలను స్వీకరించాలని ఆదేశించారు. పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టి వాటి వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందని యం.పి.డి. ఓ ఈశ్వరయ్య ఆదేశించారు. తొలుత ప్రణాళిక శాఖ కన్సల్టెంట్ అమిత్ గుప్తా పి4పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ అక్మల్ భాష, సింగల్ విండో ప్రెసిడెంట్ నారాయణస్వామి, సీనియర్ నాయకుడు సుబ్బన్న, మాజీ జడ్పీటీసి చౌడప్ప, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ ధీరజ్, తాసిల్దార్ ఉదయ్ సంతోష్, పంచాయితీ సెక్రెటరీ శ్రీనాథ్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పి4 లో భాగముగా బంగారు కుటుంబాలను

# దత్తతకు తీసుకోవాలని విజ్ఞప్తి

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొన్న విషయం విదితమే..మార్గదర్శులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డా.కంచెర్ల శ్రీకాంత్ ,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మెన్ పి.ఎస్.మునిరత్నం సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ప్రతిష్ఠాత్మకముగా చేపట్టినటువంటి పీ 4 సర్వేలో భాగముగా బంగారు కుటుంబాలను దత్తతకు తీసుకునుటకు పట్టణములోని ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రైవేటు హాస్పిటల్ వారు, పెట్రోల్ బంక్ యజమానులు, దుకాణ యజమానులు, ప్రైవేటు స్కూలు యజమానులు భూస్వాములు, మండల స్థాయి అధికారులు, గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు, ఎన్ జీ ఓ సంఘాలు కనీసము 5 కుటుంబాలను దత్తతకు తీసుకుని వారికి వ్యవసాయ, సాంకేతిక, విద్యా, వైద్య వంటి సహాయముతో పాటు మాటసాయం చేసి ప్రభుత్వ పథకాలు అర్హులగుటకు సహాయము చేయవచ్చునని కమిషనర్ శ్రీనివాస రావు పత్రికా ముఖముగా శనివారం విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఇంతవరకు ఎక్కడా చేపట్టలేదన్నారు.గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి రూపొందించారాని .. కావున పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమంలో దత్తతకు తీసుకోవడానికి ప్రముఖులు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఎంపీ మిథున్ రెడ్డి త్వరగా విడుదలవ్వాలని ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** గంగా నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి మిథున్ అన్న త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్ది రెడ్డి మిథున్ త్వరగా బయటకు రావాలని గంగాధర నెల్లూరు నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృపాలక్ష్మి గురువారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఆశీస్సులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక ఫల పుష్పాలు సారె అందించి పూజలు నిర్వహించారు.

## నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో వెలసిన నరసింహస్వామి ఆలయంలో శ్రావణ మొదటి శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జవాన్ల త్యాగాలు మరువలేనివి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశ రక్షణ కోసం పోరాడి మరణించిన జవాన్ల త్యాగాలు మరువలేనివి ప్రిన్సిపల్ డా.టి నారాయణమ్మ అన్నారు. కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం కార్గిల్ అమరవీరుల స్మారకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ హాజరై అధ్యాపకులుతో కలిసి అమరవీరులైన 527 మంది జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. విద్యార్థి దశలో ఎన్ సిసి క్రెడిట్స్ క్రమశిక్షణ బాధ్యతాయుతమైన స్వభావాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి భద్రమణి, సీఓఈ డా.ఎ విద్యులత, ఎన్ సిసి -సిటిఓ సిహెచ్ సుహాసిని, అధ్యాపకులు టీ హేమలత, ఎన్ సిసి విద్యార్థినులు పాల్గొన్నారు.








# సీట్లు గోల్మాల్.. గోవిందా..

మొదటిపేజీ తరువాయి

**150 సీట్లు ఖాళీ..**

జరిగిన స్పాట్ అడ్మిషన్లలో ఎస్వీ బాలుర జూనియర్ కళాశాలలోని ఇంటర్ ప్రథమ సంవత్సరం అన్ని గ్రూప్ లో కలిపి సుమారు 150సీట్లకు పైగా ఖాళీలు ఉన్నా ఎంతో ఆశతో కళాశాలకు విచ్చేసి విద్యార్థులు నిరాశతో వెనుదిరాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 11గంటలకు ప్రవేశాలను ప్రారంభించి కళాశాల అధికారులు నత్తనడక అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించారు. టీటీడీ అధికారుల ఆదేశాలను ప్రక్కన పెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమ సొంత కళాశాలగా మార్చుకుని అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించారు. స్పాట్ అడ్మిషన్లలో శు క్రవారం 91 సీట్లు భర్తీ చేశామని, శనివారం మరో 75కిపైగా సీట్లు భర్తీ చేసినట్లు అధికారులు చెప్పుకొచ్చారు.

**టీటీడీ అధికారుల పర్యవేక్షణ నిల్**

ఎస్వీ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు పోటెత్తే అవకాశం ఉంది. కానీ వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోగా వచ్చిన వారందరూ చెట్ల కింద పడిగాపులు కాశారు. స్పాట్ అడ్మిషన్లకు రాయలసీమతో పాటు వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు సీట్ల కోసం వస్తారని తెలిసిన కూడా టీటీడీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. టీటీడీ కళాశాలలను సందర్శించాల్సిన డిఇఓ కన్నెత్తి కూడా చూడలేదు. అసలు అధికారులు ఏం చేస్తున్నారో ఎలా చేస్తున్నారో కూడా అరా తీయని పరిస్థితి ఏర్పడింది. ప్రవేశాల ప్రక్రియపై కనీసం ఒకసారైనా కళాశాలను సందర్శించాల్సిన టీటీడీ డీఈఓ కనుచూపు మేర కనిపించకపోవడం గమనార్హం. పైస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవ డంతో ప్రిన్సిపాల్ తన ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. తమకు సీటు ఇవ్వకపోతే పోయారు కానీ కనీసం మర్యాద కూడా లేకుండా అధికారులు వ్యవ హరించారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాల్సి అధి కారులు మొఖం చాటేయడం గమనార్హం.

**తల్లిదండ్రుల అవస్థలు వర్ణనాతీతం..**

కళాశాల ఆవరణలో ప్రవేశాల కోసం వేచి ఉండేందుకు విద్యార్థులకు, తల్లిదండ్రు లకు మౌలిక వసతుల కల్పనలో ప్రిన్సిపల్ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. తల్లిదండ్రులు కళాశాల ఆవరణలోని చెట్ల కిందనే సేదతీరాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా తమ పిల్లల ప్రవేశాల కోసం విచ్చేసి ఉదయం 7గంటల నుంచి సా యంత్రం 5గంటలకు వేచి ఉన్న మాత్ర మూర్తులకు టాయిలెట్లు సౌకర్యం లేకపో వడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

### ముగిసిన స్పాట్ అడ్మిషన్లు.. ప్రిన్సిపల్ భువనేశ్వరి



శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో గత రెండు రోజుల పాటు నిర్వహించిన స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ శనివారం ముగిసింది. సుమారు 200మంది విద్యార్థులకు పైగా ప్రవేశాలు పొందారు. అర్హులైన ప్రతి విద్యార్థికి పదిలో సాధించిన మార్కులను ఆధారంగా స్పాట్ అడ్మిషన్లు పూర్తి స్థాయిలో దిగ్విజయంగా పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

### మా రూల్స్ ప్రకారమే అడ్మిషన్లు



స్పాట్ అడ్మిషన్లు నిర్వహణ టీటీడీ అధికారులు తమకు ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నిర్వహించామని, ఎలాంటి ఒత్తిడికి తలొగ్గకుండా రూల్స్ ప్రకారం ప్రవేశాలు చేపట్టామని, టీటీడీ అధికారులు కటాఫ్ మార్కులు 400గా నిర్ణయించారు. ఆ నిబంధనలు పాటించాం...

**ప్రకాష్ బాబు, ప్రిన్సిపల్, ఎస్వీ జూనియర్ కళాశాల**



## విద్యార్థులు భవిష్యత్తుకు మార్గాలు అన్వేషించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు తమ భవిష్యత్తు కోసం వివిధ కెరీర్ మార్గాలను అన్వేషించాలని అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ లోని ఆర్ అండ్ డి, న్యూ మెటీరియల్స్ టెస్టింగ్ విభాగానికి చెందిన డా.శ్రీధర్ నాయుడు అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగ అసోసియేషన్ శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని "ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్" పై ఆసక్తికరమైన గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున, కోఆర్డినేటర్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా.డి.హిమబిందు, ఉపాధ్యక్షులు డా.ఎస్.శృతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డి.నర్మిత, కార్యదర్శి, జాయింట్ కార్యదర్శులు సి హెచ్.సిరి చందనా, సివి. స్వేత, బి.వి.వి. సంగణశ్రీ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులు తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలపేట పంచాయితీ బాలేపల్లి గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ పనులు, ఇంటింటికి నుండి చెత్త సేకరణ కార్యక్రమాలను డిప్యూటీ ఎంపీడీవో జి శారదా దేవి, కోగిలేరు గ్రామపంచాయితీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో బాలాజీ శనివారం తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలలో భాగంగా ఇంటింటి నుండి చెత్త సేకరణ కార్యక్రమాలను పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది తప్పనిసరిగా నిర్వహించాలని ఎక్కడా పారిశుధ్య నిర్వహణ లోపాలు లేకుండా పర్యవేక్షించాలని ఎంపీడీవో బాలాజీ సూచించారు.ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఆధార్ కార్డులు రిజిస్ట్రేషన్ కొరకు జనన ధ్రువీకరణ పత్రాలను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని జనన ధ్రువీకరణ పత్రాలు పొందిన తర్వాత ఆధార్ కోసం రిజిస్ట్రేషన్ చేయించాలని అంగన్వాడీ టీచర్లకు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కు మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు.

## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్ :** సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ పై ప్రమాణాల జోరుగా కొనసాగింది. శనివారం రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కక్షిదారులు ఆలయానికి చేరుకున్నారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి లకు విశేష అభిషేకము, అలంకరణ నిర్వహించారు. పలువురు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. టీటీడీ అధికారులు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణ శనివార పూజలు

**చౌడేపల్లిరూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లిలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణ మాసం తొలి శనివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు అభిషేకము అలంకరణ నిర్వహించారు. శ్రావణమాసం తొలి శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి నిర్వాహకులు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



## కారు ద్విచక్ర వాహనం ఢీ - ఒకరికి గాయాలు



**రొంపిచెర్లమేజర్ న్యూస్:** కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన రొంపిచెర్ల మండలం బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయితీలోని మార్కెట్ కమిటీ సమీపంలో పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ ముంగరవారి పల్లెకు చెందిన ఎం. నారాయణరెడ్డి (63) ద్విచక్ర వాహనంలో రొంపిచెర్ల క్రాస్ వైపు పోతుండగా రొంపిచెర్ల క్రాస్ నుండి రొంపిచెర్లకు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నారాయణరెడ్డి ఎడమ కాలు విరిగింది. దీనితో చికిత్స కోసం 108 వాహనంలో అన్నమయ్య జిల్లా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రొంపిచెర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంకు విశేష స్పందన

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్రమండలం,చవరంభాకం,గ్రామపంచాయితీ నందు మాజీ తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షులు మరియు ప్రస్తుత గ్రామ కమిటీ అధ్యక్షులు పోలవరం లోకనాథ నాయుడు అధ్యక్షతన ఇంటింటికి వెళ్లే కార్యక్రమము నిర్వహించబడినది. అందులో భాగంగా చవరంభాకం గ్రామంలోని నాయకులు టిడిపి కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ఉత్సాహంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసినారు. " సుపరిపాలనలో తొలి అడుగు" విజయవంతంగా నిర్వహించారు.



# పురుషోత్తం రెడ్డి విషయంలో ప్రాణం ఇచ్చేందుకు సిద్ధమే

### - ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలం కల్లూరు కొత్తపాలెం గ్రామంలో శనివారం దువ్వూరు జనార్దన్ రెడ్డి నివాసంలో జరిగిన తొలి అడుగు సు పరిపాలన కార్యక్రమంలో స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి విషయంలో ప్రాణమిచ్చిందైనా సిద్ధమేనని ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. వైసీపీ నేతలను కుళ్ళు, కుతంత్రాలు వీడి అభివృద్ధి వైపు పయనించండి, జరుగుతున్న అభివృద్ధి చూడండి, రఫా రఫ్ఫా అంటే కుదరదు. మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అంటే ఎంతో అభిమానం రాజకీయాలకతీతంగా వాకాడులో ఆయన పేరిట కాలనీ పెట్టాం. లిమేము మగాళ్ళము అని స్వర్ణముఖి బ్యారేజీ కి జలాలు తెచ్చాము మాట ఇచ్చా నిలబెట్టుకున్నమన్నారు, ఘర్షణలు వద్దు, లాగవద్దు, అభివృద్ధి వైపు అందరూ చూడాలన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో విద్యానగర్లోని నెదర్మల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం1999 కార్గిల్ యుద్ధంలో అమరవీరులకు కార్గిల్ విజయ్ దివాస్ దినోత్సవ సందర్భంగా కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీని నిర్వహించి, హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ యొక్క ఎన్సిసి విభాగాలు, యూనిట్ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. వారు ర్యాలీ అంతటా అధిక ఉత్సాహం, దేశభక్తి, క్రమశిక్షణను ప్రదర్శించారు. దేశభక్తి నినాదాలు మ నివాళులర్పించే సందేశాలతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లను మోసుకెళ్లిన క్యాడెట్ల ఉత్సవ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నావల్ యూనిట్ అసోసియేట్ ఆఫీసర్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డి, యూనిట్ డాక్టర్ జి. మాధవయ్య, కళాశాల డైరెక్టర్ డాక్టర్ . విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో విశ్వం ప్రభంజనం

### - విద్యాలయాలకు 69 మంది విశ్వం విద్యార్థులు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** 2025-26 విద్యా



సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ 3వ జాబితా ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో కే.అశ్విన్, డి.రిషిత్, డి.జైదీప్ రెడ్డి, రియాన్స్ తేజస్, అఖిల్, అంజలి, చరణ్ తేజ, హర్షిత్ సాయి, దివ్య, వర ప్రసాద్, అరవింద్, వేదాంత్, తనుశ్రీ, సోనూ కుమార్, మమత శోభన్, హేమశిఖ, ఎస్.హృతిక్ రాయల్, సలాడీ భువనేష్, ఎం.నిహంత్ కుమార్, డి.మహిదర్, ఆర్.మనీషా, కే.ముని రూపేష్, ఏ.సంతోష్ పరాశర్, ఎన్.లాస్య చరిత, జే.పూర్వ సాయి రెడ్డి, రామ్ తేజ, హరిత, లోకేశ్వరి, భావన, కావ్య, విక్రమ్, గోపిక, జీవన్ సాయి రెడ్డి, శరత్ చంద్ర, నవదీప్ యాదవ్, జాహ్నవి, జస్వంత్, మిథున్ మిహాల్, నితీష్ సాయి, సోహిని, అబ్యూదయ, సోహిత్ తో పాటు మొత్తం 69 మంది విద్యార్థులు సీట్లు సాధించారని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలతో సీట్లు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్ అభినందించారు. గత 35 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు ర్యాంకుల కైవసం చేసుకున్నామని తెలిపారు. 2026 నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఈ క్రింది 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలన్నారు.



## సముద్ర తీరాన్ని కాపాడేందుకు మడ చెట్లు పాత్ర కీలకం

### -ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ జి శ్రీనివాసులు

**వాకాడు మేజర్‌న్యూస్ :** సముద్ర తీర ప్రాంతంలోని గ్రామాలను విపత్తు నుంచి కాపాడేందుకు మడ చెట్లు ఎంతో ప్రయోజన మని, వాటిని కాపాడాల్సిన భాధ్య త మనపై ఉందని చిల్లకూరు, గూడూరు మండలాల ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివా సులు పేర్కొన్నారు. మడ చెట్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని వాలమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మడ చెట్లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మడ చెట్లు పెంచడం వలన సముద్రతీర ప్రాంత గ్రామాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. సవ ద్ర తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా కాపాడటంతోపాటు సునామీ, తుఫాన్ తీవ్రతను తగ్గించడంలో మడ చెట్లు పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రతి ఏటా అటవీశాఖ ఆధ్వర్యంలో మడ చెట్లను సముద్రతీరంలో పెంచడం జరుగుతుందన్నారు. కొందరు స్వార్థ పరుల చేతిలో మడ చెట అంతరించిపోతున్నాయన్నారు. మడ చెట్లును కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## నైపుణ్యాభివృద్ధితోనే జీవన ప్రగతి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** నైపుణ్యాలను అభివృద్ధి పరచుకున్నప్పుడే జీవితంలో ప్రగతి సాధ్యమవుతుందని ఓబులాయిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి అన్నారు. మండలంలోని ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నతఫ పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు జీవన నైపుణ్యాలు లైఫ్ స్కిల్స్ కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ జీవన నైపుణ్యాలపై సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ లైఫ్ స్కిల్స్ నిపుణులు నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కురికాకుండా ఎలాంటి వైఫల్యాలు క్లిష్ట పరిస్థితులు ఏర్పడిన మానసిక సంఘర్షణకు లోను కాకుండా సమస్యలు ఎదుర్కొని ఆలోచనతో అధిగమించి విజయాలు సాధించాలని తమకు ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు స్నేహితులతో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో చర్చించాలన్నారు పరీక్షల్లో మార్కులే ప్రధానం కాదని జీవితంలో అనేక వైఫల్యాలు దాటి ఎదగాలని సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వారు ఆత్మన్యూనతా భావానికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో జీవితంలో విజయాలు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త చంద్రశేఖర్ కో కన్వీనర్ రామచంద్రయ్య పాల్గొన్నారు.



# టాస్క్ ఫోర్స్ సిబ్బందికి అమర హాస్పిటల్‌లో మెగా మెడికల్ చెకప్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) సిబ్బందికి అమర హాస్పిటల్‌లో శనివారం మెగా మెడికల్ చెకప్ ప్రారంభమయ్యింది. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తఉత్తర్వులు మేరకు, టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్‌లోని పోలీసులు, అటవీ శాఖ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి మెడికల్ చెకప్‌లు చేపట్టారు. శనివారం ప్రారంభమైన ఈ




కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్, హాస్పిటల్ ఎండీ డాక్టర్ గౌరినేని రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎస్పీ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బందికి వార్షిక మెడికల్ చెకప్ చేయడానికి ఈ ఏడాది అమర హాస్పిటల్ ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది యావన్మందికి రెండు రోజులు మెడికల్ చెకప్ చేస్తున్నారన్నారు. అమర ఎండీ రమాదేవి మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్ల తనకు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. పుష్ప సినిమాలో ఉన్నది సినిమా హీరో అయితే, రియల్ హీరోలు టాస్క్‌ఫోర్స్ సిబ్బందేనని కొనియాడారు. ముందుముందు అవసర మైన ఇతర చికిత్సలు కూడా అందజేస్తామని చెప్పారు. అమర చైర్మన్ డాక్టర్ గౌరినేని ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటమే జీవితంలో నిజమైన విజయం సాధించడమని తెలిపారు. మెడికల్ చెకప్‌లో భాగంగా రక్త పరీక్షలు, బీపీ, ఈసీజీ లాంటి టెస్ట్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి. వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, ఆర్ఐలు కృపానంద, సాయి గిరిధర్, సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఇంకా ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బందితో పాటు హాస్పిటల్ జీఎం ఆనంద్, సీఈఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# వస్తువుల నాణ్యతా ప్రమాణాలు గమనించాలి

## బీఐఎస్ స్టేట్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రజలు వాడే వస్తువులకు ఐఎస్ఐ మార్కు కలిగినవి వాడే



క్రమంలో వస్తువుల నాణ్యతా ప్రమాణాలు కూడా గమనించాలని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) స్టేట్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ సూచించారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీఓ వినితశ్రీ సహకారంతో బిఐఎస్ విధానంపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. పాలసముద్రం మండలంలో ప్రధాన కేంద్రంగా ఉన్న "రూరల్ యాక్షన్ ఫర్ సోషియల్ సర్వీస్" సంస్థ ప్రధాన కార్యదర్శి పావులూరు చిట్టిబాబు ద్వారా నిర్వహించిన అవగాహనకు పలువురు స్వయం సహాయక సభ్యురాళ్లు హాజరయ్యారు. ముందుగా ఐసిడిఎస్ సీడీపీఓ వినితశ్రీ మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ ద్వారా వస్తువుల నాణ్యత గురించి పరిశీలన చేసి అందరూ తెలుసుకోవాలని తెలిపారు. బిఐఎస్ స్టేట్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ మాట్లాడుతూ 2015లో భారత్ లో కేవలము 2 వేల స్టాండర్డ్స్ మాత్రమే ఉండగా 2025 నాటికి 23 వేలకు చేరిందన్నారు.

దేశములో నాణ్యమయిన మౌలిక సదుపాయాలకు ప్రోత్సహించడంలో బిఐఎస్ ప్రామాణీకరణ సంఖ్యను 55 వేలకు పెంచడం ధ్యేయంగా ఉన్నదని తెలిపారు. ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులను చూసి తీసుకోవాలని, బంగారము వంటి వాటిని తీసుకునేటప్పుడు కూడా స్టాండర్డ్స్ సూచనలు ఫాలో అవ్వాలన్నారు. హాల్ మార్క్, వస్తువు నాణ్యతను తనిఖీ చేయడానికి హెచ్.యుఐడీ కోడ్ ను చూడాలని తెలిపారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులు కొనేటప్పుడు సిఆర్ఎస్ మార్క్ ఉండేలా గుర్తు చేసుకోవాలని సూచించారు. చిట్టిబాబు మాట్లాడుతూ ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులు గ్యాస్ సిలిండర్ స్టవ్‌లు వంటపాత్రలు, హెల్మెట్లు వీటిని కూడా చూసి వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ విజోర్స్ కవిత, ఫమిద , అంగన్వాడీ టీచర్స్ అనిత, లావణ్య, రాధిక, రత్న, భారతి, సుమారు 60 మంది వినియోగదారులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ నవధాన్యాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం

## భూమి సారవంతం పెంపుకు నవధాన్యాలు శ్రేష్టం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** భూమి సారవంతంను పెంపొందించడానికి నవధాన్యాలు విత్తడం శ్రేష్ఠమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.శనివారం మధ్యాహ్నం పిచ్చాటూరు మండలం కీలపూడి రైతు సేవా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ నవధాన్యాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో నవధాన్యాలు విత్తడం వల్ల పచ్చి రొట్ట విత్తనాలు విత్తినంతగా భూమి సారవంతం పొందుతుందన్నారు. నవధాన్యాలు ఒక బ్యాగ్గు ధర రూ.650లు అని, రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, ఢిల్లీ బాబు, ఏఓ, వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ హోమ్ మంత్రి అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని హోం మంత్రి అనిత మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# పరీక్షల విభాగంలో వీసీ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని పరీక్షల విభాగానికి వీసీ సిహెచ్ అప్పారావు శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పరీక్షల విభాగంలో పలు రికార్డులను పరిశీలించి, పరీక్షల షెడ్యూలు, త్వరలో జరగనున్న పరీక్షల ఫీజుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొందరు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని గుర్తించారు. సంబంధిత అధికారులను పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షల సమాచార కేంద్రం పనితీరుపై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో పరీక్షల విభాగం కీలకమైనదని, ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని, అవినీతికి చోటు లేకుండా నిబద్ధతతో పని చేయాలని ఉద్యోగులకు సూచించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయి జకీ, ఎమ్మెల్యే ఆకె పాటి అమర్నాథ్, సినీనటి నిరోషా, ప్రభుత్వ విప్ శ్రీధర్‌లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.







# నేటి నుండి ఆగస్టు 1 వరకు నిర్వహించనున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## తిరుపతి జిల్లాలో హాజరుకానున్న 3654 అభ్యర్థులు

## జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** ఈనెల 27.07.2025 నుండి 01.08.2025వ తేదీ వరకు జిల్లాలో జరగనున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షలు, మే-2025 సెషన్ (నోటిఫికేషన్ నం.04/2025) పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని హాల్ నందు సంబంధిత అధికారులతో రేపు జరగనున్న పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుండి ఆగస్టు 1 తేదీ వరకు నిర్వహించనున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షలు సంబంధించిన పరీక్షలు Objective type Papers ఉ.10




నుండి మ12, మ.3 నుండి మ.5, Conventional type Papers ఉ.10 నుండి మ.1 మ.3 నుండి మ.6 వరకు 1 సెంటర్ నందు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 1 సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ 3654 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ఒక డిప్యూటీ తహశీల్దార్ లైజన్ అధికారిగా నియమించడం జరిగిందని అని తెలిపారు.పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్లు, వైర్లెస్ హెడ్‌సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షాకేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, తాగునీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్‌టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. 9105- డిజిటల్ జోన్, జూపార్క్ రోడ్, చెర్లోపల్లి గ్రామం, తిరుపతి 517503. ఈ సమావేశంలో నుండి ఆర్.వెంకట రమణ, సెక్షన్ ఆఫీసర్, బి.వి.ఎస్.శేఖర్, సెక్షన్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ క్యాన్సర్ గ్రిడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ 3వ వార్షిక సమావేశం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ క్యాన్సర్ గ్రిడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ వారు జులై 26 27 తేదీల్లో శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తిరుపతిలో తమ 3వ వార్షిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ క్యాన్సర్ డాక్టర్లు పాల్గొన్నారు. 2012లో టాటా మెమోరియల్ సెంటర్ ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న క్యాన్సర్ ఆసుపత్రులు, పరిశోధన సంస్థలు, సేవా సంస్థలతో కలిసి పని చేస్తోంది. దీని ప్రధాన లక్ష్యం – క్యాన్సర్ నివారణ, గుర్తింపు, చికిత్స కోసం సమాన ప్రమాణాలు రూపొందించడం, మంచి వైద్య సేవలు అందించటం పరిశోధనలను ప్రోత్సహించటం. గత దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో హెూమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ వంటి కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వంతో ఒప్పందం ద్వారా స్టేట్ చాప్టర్ ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 19 ఆసుపత్రులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. రూపొందించిన చికిత్స మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం కూడా దత్తత తీసుకుంది. వీటిని ఆంధ్రప్రదేశ్‌లో అన్ని క్యాన్సర్ కేంద్రాల్లో ఒకే విధంగా అమలు చేయడం ఈ చాప్టర్ ముఖ్య ఉద్దేశం. గతంలో 2023, 2024లో కూడా విజయవంతంగా సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సంవత్సరం సమావేశానికి డాక్టర్ ఉమేష్ మహంత్‌శెట్టి (హెూమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్) డాక్టర్ ప్రసాంత్ పెనుమాడు నాయకత్వం వహించారు. ఈ సమావేశం ప్రధాన థీమ్ సాధారణ క్యాన్సర్లకు సంబంధించిన మార్గదర్శకాలను అమలు చేయడం ద్వారా అందరికీ అందుబాటులో ఉండే చికిత్స అందించడండా. ఎన్‌టీఆర్ వీఎస్‌టీ పథకం ద్వారా వర్తిస్తుందన్నారు. ఈ సమావేశం జీనిటో–యూరినరీ, గ్యాస్ట్రోఇంటె స్టినల్ లివర్ సంబంధిత క్యాన్సర్లపై దృష్టి సారించింది. ఈ మార్గదర్శకాలను పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి డాక్టర్లతో చర్చలు జరిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం.టి. కృష్ణబాబు (ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆరోగ్యశాఖ, ఆంధ్రప్రదేశ్) ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా డాక్టర్ సి.ఎస్. ప్రమేష్ (టాటా మెమోరియల్ హాస్పిటల్ డైరెక్టర్), డాక్టర్ కైలాష్‌శర్మ, డాక్టర్ ఉమేష్ మహంత్‌శెట్టి, దినేశ్ కుమార్ పాల్గొన్నారు. డాక్టర్ ఉమేష్ మాట్లాడుతూ ఈ సమావేశం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ రోగులకు ఉత్తమ సేవలు అందించడానికి మార్గాలు సిద్ధం అవుతున్నాయన్నారు. డాక్టర్ ప్రసాంత్‌ను కార్యక్రమం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ క్యాన్సర్ గ్రిడ్ గురించి 2012లో టాటా మెమోరియల్ సెంటర్ ద్వారా ప్రారంభించిన దేశవ్యాప్తంగా క్యాన్సర్ ఆసుపత్రులు, పరిశోధన కేంద్రాలను కలుపుతుంది. దీని ఉద్దేశం క్యాన్సర్ చికిత్సలో ఒకే విధమైన ప్రమాణాలు అమలు చేయడం, సరసమైన సేవలు అందించడం, పరిశోధనలను ప్రోత్సహించడం, డాక్టర్లకు శిక్షణ కల్పించడం. శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తిరుపతిలోని ఆధునిక క్యాన్సర్ ఆసుపత్రి. ఇది టాటా ట్రస్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం భాగస్వామ్యంలో రూపొందించబడింది. లక్ష్యం అందరికీ నాణ్యమైన క్యాన్సర్ చికిత్సను అందించటం. ఇక్కడ వైద్య, రేడియేషన్, శస్త్ర చికిత్సలతో పాటు పల్లియేటివ్ కేర్ కూడా అందిస్తున్నారు.

# వేంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రిని సందర్శించిన దినేష్ కుమార్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.దినేష్ కుమార్, జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ రెడ్డితో కలిసి శనివారం తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రిని సందర్శించారు. హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ఎన్టీఆర్ వైద్య సేవాట్రస్ట్ పదకాన్ని అమలు చేస్తున్న విదానాలను సమగ్రంగా వివరించారు. దినేష్ కుమార్ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ పదకం అమలును అన్ని స్థాయిలలో శ్రద్ధగా పరిశీలించారు. రోగులను పోర్టల్లో నమోదు చేసే ప్రక్రియ గురించి తెలుసుకునేందుకు ఆరోగ్య మిత్రాతో సంభాపించారు. అలాగే వారు ఆసుపత్రి పలు విభాగాలను పరిశీలించి. ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలు చికిత్స పొందే సమయంలో ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించి వివరంగా తెలుసుకున్నారు. కంటి సంబంధిత వైద్య సేవలు పొందుతున్న రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. సంభాషణ సమయంలో రోగులు ఆసుపత్రి అందిస్తున్న నాణ్యమైన కరుణతో కూడిన సేవలపై హృదయపూర్వక సంతృప్తి వ్యక్తం చేశారు. చాలామంది తమ సానుకూల అనుభవాలను పంచుకున్నారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ వర్దన్ డా.ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ఉద్యోగుల ఆరోగ్య పదకం ద్వారా అన్ని నిబందనలను కచ్చితంగా పాటిస్తూ 2024 సంవత్సరంలో మొత్తం 15.138 కేసులకు చికిత్స అందించామని పేర్కొన్నారు.



# మానవ హక్కులను ఆశ్రయించిన క్వారీ బాధితులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండలం తీర్థం గడ్దూరు సమీపంలో అక్రమక్వారీ పనులను నిలుపుదల చేయడానికి సహకరించాలని కోరుతూ బైరెడ్డిపల్లి మండలం టి.గడ్దూరు సమీపగ్రామాల రైతులు శనివారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవహక్కుల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం, డివిజన్ కార్యదర్శి మణికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడ జరుగుతున్న అక్రమ క్వారీ గురించిదాన్ని నివారించడానికి చేసిన విశ్వ ప్రయత్నాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. డి.వి. మునిరత్నం మాట్లాడుతూ టి.గడ్దూరు గ్రామం వద్ద అక్రమంగా క్వారీ పనులు నిర్వహిస్తున్న వెంకటేష్ రెడ్డికి రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు పొల్యూషన్, అధికారులు కుమ్మక్కై అడ్డుదారుల్లో



రైతులు అనుమతులు లేకుండా వెంకటేష్ రెడ్డికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. క్వారీ శబ్దాలకు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు పంట పొలాలు తీవ్రంగా నష్టపోతాయనే విషయం ప్రభుత్వ అధికారులకు తెలియదా అని నిలదీశారు. ఇప్పటికే క్వారీ శబ్దాలకు చిన్నపిల్లలు గర్భవతులు వృద్ధులు, బాలింతలు అనేకమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని అనేక నివాసం ఉంటున్న ఇండ్లు పగుళ్లు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. అన్ని డిపార్ట్మెంట్ అధికారులు స్వయాన క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి ప్రజాభిప్రాయం పంచాయతీ రిజర్వేషన్ రైతులు యొక్క పంట పొలాలుకు వ్యవసాయ బోర్లకు కలిగే ఇబ్బందులు తెలుసుకోవలసింది పోయి వెంకటేష్ రెడ్డి ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి కళ్ళు మూసుకుపోయి అన్ని సక్రంగా ఉన్నాయని రిపోర్ట్ ఇవ్వడం అధికారుల యొక్క చేతకానితనానికి నిదర్శనమన్నారు. పంటలు ఇండ్లుతో పాటు ప్రాణాలు పోతున్నాయని అడుక్కుంటుంటే కాపాడాల్సిన ఎస్సై బాధితులను స్టేషన్‌కి రప్పించి కేసులు పెడతామని బెదిరించడం సబబుకాదన్నారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఉన్న అధికారులకు నాయకులకు రైతులు మొరపెట్టుకున్న ఇంతవరకు స్పందించకపోవడం చూస్తుంటే అవినీతి, అక్రమార్కునికి గొడుగు పట్టినట్టు ఉందనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా మండల అధికారులు స్పందించి వెంకటేష్ రెడ్డికి అక్రమ క్వారీకీ ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దుచేసి ప్రజలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆ ప్రాంతంలోని రైతులతో కలిసి మానవ హక్కుల సంస్థ సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 40 మంది వరకు హాజరయ్యారు.



# పంచగవ్య ఆధారితతో ఆర్థిక బలోపేతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పంచగవ్య ఆధారిత స్థాపనతో యువత ఆర్థిక బలోపితం సాధ్యమని సృజనాత్మక ఆర్థిక నిపుణురాలు డా.పి.హర్ష భార్గవి తెలిపారు. మహిళా వర్సిటీ, భారత్ ఏకం సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సంస్థలతో కలిసి “సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక మూలాల నుండి ఆర్థిక మార్గాలవైపు” అనే శీర్షికతో ఒకరోజు సెమినార్ శనివారం నిర్వహించారు. ఐసర్ పోస్ట్ డాక్టరల్ ఫెలో, సృజనాత్మక ఆర్థిక నిపుణురాలు డా.పి.హర్ష భార్గవి పంచగవ్య అంటే దేశీయ ఆవు నుండి పొందిన ఐదు పదార్థాలు పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, గోమయం ఆధారంగా ఆరోగ్య, జీవనశైలి పర్యావరణహిత ఉత్పత్తులను ఎలా ఆదాయ వనరులుగా మార్చుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ ప్రొ.పి.విజయలక్ష్మి, పీఎం ఉష సభ్యురాలు ప్రొ ఆర్.ఉష, సమన్వయకర్త ప్రొ. సి.వాణి హాజరయ్యారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు శంకర్ రెడ్డి

## వాడవాడల పసుపు మాయంతో దద్దరిల్లుతున్న సుపరిపాలన

**సత్యవేడు మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పాలమంగళం గ్రామంలో సుపరిపాలన కార్యక్రమానికి నియోజకవర్గం ప్రోగ్రామ్ కోర్డినేటర్ శంకర్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఇంటింటికి సూపరిపాలన కరపత్రాలు పంచుతూ ముందుకు సాగుతు ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించుతూ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఇంకా ఏదైనా ఉన్నట్లయితే వెంటనే దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు రూ.30వేలు విలువ చేసే డెస్కులు వితరణ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని, బెస్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.30 వేలు విలువ చేసే డెస్క్ లను రొంపిచెర్లకు చెందిన దాతలు గోగులపాటి కిషోర్ కుమార్, హిమబిందు, రెడ్డి మణికంఠలు అందజేశారు. ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాంద్ బాషా, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆధ్వర్యంలో పాఠశాలకు డెస్కులను అందించారు. అలాగే విద్యార్థులకు విద్యా సామాగ్రి అయిన నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గోగులపాటి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు గోగులపాటి జనార్దన్ శెట్టి, గోగులపాటి సులోచనమ్మల జ్ఞాపకార్థం విద్యార్థులకు డెస్క్ లను అందించడం జరిగింది అన్నారు. అలాగే వారి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తన వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం చాలా సంతోషకరమన్నారు. దాత కిషోర్ కుమార్ ను, ప్రధానోపాధ్యాయులు చాంద్ బాషాను అభినందించారు. గ్రామాల్లో ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వారి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన కనీస వసతులు, సౌకర్యాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు కిరణ్, అనసూయ, డీటీఈఓ హరి, ఎంఐఎస్సీఓ రవి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో సినీ నటి నిరోష



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుడిమల్లం శ్రీ పరుశు రామేశ్వర స్వామి సేవలో చలనచిత్ర నటి నిరోషా వారి స్నేహితురాలు స్వామిని దర్శనానికి విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో కార్యనిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి స్వాగతం పలికి, స్వామి వారి యొక్క చరిత్ర విశిష్టతను తెలియజేసి, స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వారిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్‌గా మణికంఠ కామాటం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సర్వశిక్షాఅభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే మార్గాలను తెలియ జేయడానికి జిల్లా కెరీర్ గైడెన్స్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్‌గా పుంగనూరుకి చెందిన మణికంఠ కామాటం నియమించ బడ్డారని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విద్యా సంస్థలైనా పాఠశాల కళాశాల విద్యార్థులు సెలవు రోజుల్లో ఉచిత కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ కొరకు 9581432310 ఫోన్ ద్వారా సంప్రదించ వచ్చు అన్నారు.

## ఏర్పేడు మండలం ఎంఈఓ ఆఫీస్ తనిఖీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి శనివారం కె.వి.ఎన్ కుమార్ ఏర్పేడు మండల విద్యా శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించి ప్రగతి నివేదికలను గురించి చర్చించారు. క్వశ్చన్ పేపర్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్.వి.ఎస్ హైస్కూల్ ని సందర్శించడం జరిగినది ఆ స్కూలుకు సంబంధించిన పిల్లలతో చర్చించి పదవ తరగతి విద్యార్థులతో మా యొక్క సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రేమలత, దయాకర్ రావు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి కానిస్టేబుల్ మృతి



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** డక్కిలి మండలం సంగనపల్లి గ్రామానికి చెందిన సద్దికూటి అశోక్ కుమార్ (32)వెంకటగిరి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నాడు.ఇతను 2018 బ్యాచ్ కి చెందిన వ్యక్తిగా సమాచారం. మధ్యాహ్నం సమయంలో గూడూరు నుండి వెంకటగిరికి ట్రైన్‌లో వస్తుండగా జారిపడి మరణించాడు. సంఘటన స్థలంకి చేరుకున్న రైల్వే పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనపై వెంకటగిరి పోలీస్ వారు సంతాపం తెలియజేసారు.

## పీఏపై అసత్యాలు సరికాదు : పొద్దుటూరు రాజా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వ్యక్తిగత కార్యదర్శి చంద్రపై అసత్యాలు చెప్పడం సరికాదని మండల టిడిపి యువ నాయకుడు పొద్దుటూరు రాజా ఆరోపించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు మాట్లాడుతూ కొందరు వైసిపి కోవర్టులు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ఎక్కడ అవినీతి చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గం లో ఎంతో అభివృద్ధి చేస్తుండడంతో వారికి మతిభ్రమించిందని ఆరోపించారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని వివరించారు. ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు.

## పందెం కోళ్ళ కేసులో ఆరుగురు అరెస్ట్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెతిగుట్లపల్లి అడవి ప్రాంతంలో కోడిపందాలు ఆడుతున్న సమాచారం రావడంతో శనివారం ఎస్ ఐహరిప్రసాద్ ఎస్ ఐ వెంకటరమణ తమ సిబ్బందితో కలిసి వెళ్లి ఆరుగురుని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 3600 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు

## సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో బాబు నాయుడు



గుడిపల్లి మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన తొడిగి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గుడిపల్లి మండలంలో మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో మండలంలో జోరుగా ప్రజల వద్దకు నాయకులు వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నట్టు బాబు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండలంలోని కొడతనపల్లి పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నట్టు బాబు నాయుడు తెలిపారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి వారి వద్ద నుండి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, సంపంగి, పలువురు పాల్గొన్నారు.

# ఆపరేషన్ థియేటర్‌లో నర్సుల పాత్ర కీలకం

**- అపోలో యూనివర్శిటీ విసి డా. హెచ్. వినోద్ భట్**
**- రాష్ట్ర స్థాయి ఓటీ నర్సింగ్ వర్క్‌షాప్ ప్రారంభం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నవీన వైద్య సేవల్లో కీలకమైన ఆపరేషన్ థియేటర్ నర్సింగ్ శిక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు అపోలో నర్సింగ్ కాలేజ్, చిత్తూరు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ శనివారం ప్రారంభమైంది. అపోలో యూనిర్శిటీలోని డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి నాల్డెజ్ సెంటర్ సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన ఈ వర్క్‌షాప్‌కు రాష్ట్రంలోని వివిధ నర్సింగ్ కళాశాలల నుంచి వచ్చిన 616 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్ భట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఓటీ నర్సింగ్ అనేది అత్యంత స్పెషలైజ్డ్ ఫీల్డ్. శస్త్రచికిత్స సమయంలో నర్సుల పరిజ్ఞానం, నైపుణ్యం, చురుకుదనమే సర్జన్ విజయంపై ప్రభావం చూపుతుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రాక్టికల్‌గా నేర్చుకోవాలి," అని అన్నారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అండ్ రిసర్చ్ (ఏఐఎంఎస్ఆర్) డీన్ డాక్టర్ అల్‌ఫెడ్ జె అగస్టిన్ మాట్లాడుతూ 'ఓటీ నర్సులు శస్త్రచికిత్స విజయానికి కనిపించని పునాది లాంటివారని. వారి నిశ్శబ్దమైన సేవ, అపారమైన నైపుణ్యం అంతర్ముఖంగా సాగినా ఆ ప్రభావం అంతులేనిదన్నారు. సర్జన్‌గా తన అనుభవంలో, ప్రతి విజయవంతమైన ఆపరే షన్ వెనుక ఓ సమర్థ నర్సింగ్ టీమ్ ఉందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ది అపోలో యూనిర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోత రాజు, ఏపిఎన్ఎంసి అబ్జర్వర్, కపడ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రిన్సి పల్ డాక్టర్ ఎస్.శశికళ, అపోలో గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ డీన్ డాక్టర్ మాలా తాయుమనవన్, అపోలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, వైస్ ప్రిన్సిపల్ జింటో మాథ్యూస్, సీనియర్ క్లినికల్ నర్సింగ్ ఆఫీసర్ లిశాలిని, డీన్‌లు, అధ్యాపకులు తదితరులు పాల్గొ న్నారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఓటీ సెటప్, స్టెరిలైజేషన్ ప్రక్రి యలు, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, ఇన్‌స్ట్రుమెంట్ హ్యాండ్లింగ్, ప్రీ, పోస్ట్ ఆపరేటివ్ కేర్ వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమోస్, లైవ్ సెషన్లు నిర్వ హించనున్నారు. నర్సింగ్ విద్యార్థులకు ఆసుపత్రుల్లో ఎదురయ్యే వాస్తవ పరిస్థితులకు దగ్గరగా శిక్షణ ఇవ్వడమే వర్క్‌షాప్ ప్రధాన లక్ష్య మని అపోలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ టి.జయంతి పేర్కొన్నారు.

## సుపరిపాలనతో తొలి అడుగు

**- జనం చెంతకు.. తొలి అడుగు.. జనంతోనే ముందడుగు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం ప్రభుత్వం ఏడాది విజయాలను ప్రజలకు వివరిస్తూ వారి మన్ననలను పొందడమే కాకుండా స్థానిక సమస్యలపైన స్పందిస్తూ నాయకులు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటూ ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీస్ మునిరత్నం,టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాంలు పాల్గొన్నారు. మండల పరిధిలో నడుమూరు పంచాయతీ రాంబాదునూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాసులు, క్లస్టర్ కో ఇంచార్జి వెడి,యూనిట్ ఇంచార్జి శరవణ, బూత్ ఇంచార్జి వెంకటేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య గంగమ్మ ప్రతిష్ఠ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదోనలో సత్య గంగమ్మ ప్రతిష్టను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అమ్మవారి ఉపాసకుడు హరినాథ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్ద వేలూరు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యుల మధ్య నడివీధిలో సత్య గంగమ్మను ప్రతిష్టించారు. ఉదయాన్నే ప్రతిష్టా కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించారు. అదేవిధంగా విశేష పూజలు నిర్వహించి అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు గైకొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



పలమనేరు మేజర్ న్యూస్: స్థానిక పట్టణ సమీపంలోని సాయినగర్ లోగల ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "కార్గిల్ విజయ్ దివస్ " వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ మాట్లాడుతూ...కార్గిల్ యుద్ధ విశేషాలు ప్రాముఖ్యతను సైనికుల త్యాగాలను గురించి విద్యార్థులకు వివరించారు. కార్గిల్ విజయంపై విద్యార్థులకు వ్యాసరచన,వకృత్వ,చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ, అధ్యాపక బృందం ఎన్. ఎస్. ఎస్ వాలంటర్లు విద్యార్థులు పాల్గొని అమరులైన సైనికులకు ఘనంగా నివాలులు అర్పించారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా మేడారం సుబ్రహ్మణ్యం రెడ్డి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీ ఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ సూచనలతో తిరుపతి జిల్లా నూతన ఉపాధ్యక్షులుగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డిని కలిసి వెన్నుకున్నారు. గతంలో కూడా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి జిల్లా కార్యదర్శిగా, జిల్లా అధికార ప్రతినిధిగా, ఏర్పేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి టౌన్ మండలాలకు పార్టీ ఇంచార్జిగా అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ గా పనిచేయడం జరిగింది. విద్యాభ్యాసం కాలంలో కూడా రాష్ట్రీయ స్వయం సేవక్ నందు, ఏబీవీపీలోనూ, పార్టీలో కూడా చురుగ్గా పనిచేశారు. ఈ సందర్భంగా మేళా గారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, దేశ పరిరక్షణ కోసమే పుట్టిన పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో పని చేయడం నా పూర్వజన్మ సుకృతమని తెలిపారు. పార్టీ అభివృద్ధికి నేను శక్తీవంచన లేకుండా పనిచేస్తూ, పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నాకు జిల్లా ఉపాధ్యక్షా పదవి రావడానికి కృష చేసిన రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలను ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

## కూటమి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

**- తెలుగుదేశం నేత రావిళ్ళముని రాజా నాయుడు**



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు పెద్ద కనపర్తి పంచాయతీ చిన్న కనపర్తి గ్రామం తొలి అడుగు పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమం నిర్వహించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నికి తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో, భూత్ ఇన్చార్జెస్, శంకర్ నాయుడు మరియు కనపర్తి చలపతి, వాసు నాయుడు, రఘురామయ్య, ఎక్స్ సర్పంచ్ చలపతి, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మురళి నాయుడు, జయరామయ్య, బత్తెమ్మ, చంద్ర, యూనిట్ ఇన్చార్జిలు, లెక్కలు మురళి నాయుడు, టిడిపి నాయకులు, సుశేకర్ నాయుడు, రామానాయుడు, వెంకటాచలం, చింతబట్ల భాస్కర్ నాయుడు, మోహన్ నాయుడు, తాతయ్య, యూనిట్ ఇంచార్జ మునిరాజా, భయ్యా రెడ్డి, రాజేంద్ర, రమణారెడ్డి, గుర్రప్ప, ఓబుల్ రెడ్డి,ఎస్సీ నాయకులు తోట్టంబెడు మండలం సెల్ అధ్యక్షులు నెలబల్లి సునీల్, సింగమల భాస్కరయ్య, గున్నయ్య, ఈడూరు రామయ్య, ఈడూరు పెంచలయ్య, కల్లిపూడి సుబ్రహ్మణ్యం, ఎక్స్ సర్పంచ్ మునిరత్నం, మహిళా నాయకులు సరోజనమ్మ, రమాదేవి, చంద్రకళ, మాధవి, రత్న, సుప్రియ, నీరజ, అమ్ములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా కార్యదర్శిగా ప్రసాద్ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన సమాచారం మేరకు చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం మాజీ గంగమ్మ గుడి డైరెక్టర్, మాజీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ రెడ్డికి జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, మాజీ ఎంపీ రెడ్డప్పకు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమా కరుణాకర్ రెడ్డి కి జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నకు పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.... వైయస్సార్సీపీ పార్టీ తనపై నమ్మకంతో పదవి కట్ట పెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తాను పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు.

## పార్లపల్లిలో రికాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పార్లపల్లి గ్రామంలో వైస్సార్సీపీ సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్, మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు, వైస్ బాబు రెడ్డి అధ్వర్యం లో స్థానిక నాయుకులతో కలిపి చంద్రబాబు ఇచ్చిన హామీలను చెప్పి చంద్రబాబు ప్రజలను ఎలా మోసం చేసారో చంద్రబాబు వల్ల ఎంత నష్టపోయారు వివరించారు. జగన్ ప్రభుత్వం లో జరిగిన సంక్షేమం అభివృద్ధి ని గుర్తు చేసారు. ఈ సందర్భంగా పార్లపల్లి గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వచ్చాయని ఇప్పుడు ఏమి రావడం లేదు పనులు సరిగా లేవు అని ఇప్పుడు ప్రభుత్వం ఎవరిని పట్టించుకోవడం లేదు అని వాపోయారు. ఈ కార్యక్రమంలో బిరేంద్ర రాజు, భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి గురునాధం, గ్రీవియన్స్ కార్యదర్శి సాయి నాయుడు, జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, జిల్లా క్రియాశీలక అనుబంధ విభాగాల నాయకులు జయచంద్ర నాయుడు, అజయ్ రెడ్డి, సంజీవయ్య ప్రసాద్ పాల్, ప్రసాద్, శేఖర్, వెంకటేష్, శివ, మనోహర్, కిక్ వెంకి, వెంకటేష్, నాయకులు చంద్రారెడ్డి, హరి,మీరా రెడ్డి, గ్రామ నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న ఈ 1 కే.సుబ్రహ్మణ్యంకు సన్మానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పలమనేరు పురపాలక సంఘంలో ఇంజనీరింగ్ విభాగం నందు ఈ 1 క్లర్క్ విధులు నిర్వహిస్తున్న కె సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ పదోన్నతపై నూజివీడు పురపాలక సంఘమునకు మేనేజర్ గా బదిలీ అయిన నేపథ్యంలో స్థానిక పురపాలక సంఘంలోని నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ సమావేశ మందిరం నందు వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.... సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ వారి యొక్క సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, మెప్మా సి ఎం ఎం బాబా, సి ఓ లు జగదీష్, సుబ్రహ్మణ్యం గౌడు, కిరణ్, ఖాజాపీర్, బి ఆర్ సి కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, జగదీష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే రోజుల్లో కొత్తపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**- ప్రతి ఒక్కరు చదువు,ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని పిలుపు**

**- ఎన్.వి.సి. వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని కొత్తపేట ఇంచార్జి అప్పు (ముఖేష్), యువ నాయకుడు సుజీల అధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌విసి వాలీబాల్ టోర్నమెంట్ ను కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని..ప్రతి ఒక్కరు చదువు ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు 22 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తూరని పనులు



చురుకుగా జరుగుతున్నాయని రాబోయే కొన్ని రోజులలో స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆ స్టేడియంలో నిత్యం క్రీడలాడుతూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందడానికి ప్రయత్నించాలని కోరారు. ఈ ఒక టోర్నమెంట్ను నిర్వహిస్తున్న కొత్తపేట యువ నాయకుడు రాహుల్ కుమార్ (సుజి)ని అభినందనలు తెలిపారు.అదే విధంగా కొత్తపేట ఎప్పుడు తెలుగుదేశ పార్టీకి కంచుకోటని ఇక్కడ ఉండే ప్రజలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో కొత్తపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి గోపీనాథ్, కుప్పం నియోజకవర్గ విస్తీర్ణ విభాగ కమిటీ సభ్యులు మంజునాథ్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు(ముకేష్), టీఎన్ఎస్ మునెప్ప, నాయకులు మహేంద్ర, హరినాథ్ గౌడ్, కృష్ణన్, నరసింహులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ కుప్పమే లక్ష్యంగా ఐటిసివారితో ఒప్పందం

**- మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు**



**కుప్పం,మేజర్ న్యూస్:** స్వచ్ఛ కుప్పమే లక్ష్యంగా ఐ.టి.సి.వారితో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం కుప్పం మునిసిపల్ కార్యాలయం నందు కమిషనరు శ్రీనివాసరావు ఐ.టి.సి. తరపున ఎ.జి.ఎస్.స్వచ్ఛంద సంస్థ (అకాడమి ఆఫ్ గాంధియన్ స్టడీస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ మూర్తితో ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ ఒప్పందంలో ఎ.జి.ఎస్ సంస్థ వారు కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 25 వార్డుల



యందు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి రోజు వారి ఉత్పత్తి జరిగే చెత్త నిర్వహణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వ్యర్థాలను విజన చేసేలా ప్రజలను ప్రోత్సహించి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన స్వచ్ఛ కుప్పం అనే లక్ష్యాన్ని సాదించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం అని తెలిపారు.రీసైక్లింగ్ చేయడం, హోం కంపోస్టు చేయడం పైన ప్రజలకు అవగాహన కల్పించి ఐ.టి.సి. కంపెనీ వారు సి.ఆర్.ఎస్.ప్రాజెక్ట్ క్రింద ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఎ.జి.ఎస్. ప్రతినిధులు తెలిపారు.ఈ ఒప్పందంలో మునిసిపల్ ఎ.ఇ. ఆంజనేయులు నాయక్, ఎ.జి.ఎస్. రీజినల్ కో ఆర్డినేటర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముట్టెంబాకలో తొలి అడుగు సుపరిపాలన

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాశం సునీల్**

**వాకాడు మేజర్ న్యూస్ :** మండలంలోని ముట్టెంబాక గ్రామం లోని శనివారం తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన కరపత్రాలను పంపిణీ చేశారు. మండలంలోని తొలి అడుగు సూపరి పరిపాలనలోని భాగంగా ముట్టెంబాక, గ్రామంలోని ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్న ఫలాలను గురించి మహిళలకు వివరించారు. ముట్టెంబాక గ్రామంలోని అంగనవాడి కార్యకర్తలు శోభ సలోమి గర్భిణీకి శ్రీమంతం చేయగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆశీస్సులు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు సి ఐ హుస్సేన్ బషా, ఎంపీడీఓ శ్రీనివాసులు, తాసిల్దార్ రామయ్య, ట్రాన్స్కో ఏఈ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, ఏపీవో విజయ, ఏవో దీప, మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాడు సొసైటీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, దువ్వూరు జనార్దన్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, హరీష్ నాయుడు, నెల్లూరు సుధాకర్‌రెడ్డి, గ గాధర్ రెడ్డి, మోహన్ నాయుడు, గోపి నాయుడు, అరుణ్ కుమార్ వివిధ శాఖల సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రత్యేక అలంకరణలోవన వేణుగోపాల స్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆదారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# జాతీయ రోడ్ల నిర్మాణాల్లో పచ్చదనం ఉండే విధంగా ప్రణాళిక అమలు చేయాలి

## కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం అటవీ భూముల ద్వారా వెళితే అటవీ నిబంధనల ప్రకారం పర్యావరణ



అనుమతులు తప్పనిసరి అని కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయలు తెలిపారు శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో పలమనేరు రిజర్వ్ ఫారెస్ట్ టేకుమంద ఎక్స్ టెన్షన్‌లో నిర్మిస్తున్న నాలుగు లైన్ల బెంగళూరు చెన్నై గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే రెండవ విడత పనులపై రాష్ట్ర చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీధర్‌తో కలిసి కేంద్ర సాధికార కమిటీ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అనంతపురం తిరుపతి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ యశోద భాయ్ సెల్వం, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ భరణి ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు. కేంద్ర సాధికార కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టాండింగ్ కమిటీ సూచనలను అనుసరించి చిత్తూరు అటవీ డివిజన్ పరిధిలోని 7.1 కిలోమీటర్ల రహదారి, రాయల ఎలిఫెంట్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టడంలో భాగంగా వన్యప్రాణులు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రహదారులను నిర్మించాలని తెలిపారు. కేంద్ర రోడ్డు రవాణాశాఖ ఆదేశాల మేరకు రహదారి వెంబడి అనుకూలించిన ప్రదేశాలలో చిన్న ప్రాణులు స్వేచ్ఛగా వెళ్లేందుకు హంద్ర పాసులు నిర్మించాలని తెలిపారు. ప్రతిపాదిత ఎక్స్‌ప్రెస్‌వేను వన్య ప్రాణులు అడ్డంగా దాటకుండా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఏనుగుల కోసం కర్ణాటక ఆర్టీసీ శాఖ బందిపూర్ మరియు నాగర్హ హెూల్ నేషనల్ పార్కులలో అమలు చేసిన యాంత్రిక రైల్వే అడ్డంకి రూపకల్పన విధానంను జిల్లాలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రాణులు దాటి దగ్గర రహదారికి కింది వైపుగా చైన్ లింక్ ఫెన్స్ ఏర్పాటు చేయడం ద్వారా చిరుతలు స్లాక్ బీర్స్ వంటి వన్యప్రాణులకు అనుకూలిస్తుందని తెలిపారు. వన్యప్రాణుల కదలిక అధ్యయనానికి ఎన్‌హెచ్ఎఐ నుండి నిధులు సమకూర్చి జిపిఎస్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వినియోగించి ప్రాంతీయ సంస్థలు పరిశోధకులు వన్యప్రాణుల సంరక్షణ అధికారి జిల్లా అటవీ అధికారి, ఫీల్డ్ సిబ్బందిని కలుపుకొని ఒక పరిశోధనా ప్రాజెక్టును అమలు చేయాలన్నారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించుటకు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో పది కిలోమీటర్ల లోపల వన్యప్రాణుల సంరక్షణకు తక్షణ స్పందన బృందాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా అడవులు తరుగుతున్న నేపథ్యంలో అందుకు సమాన స్థలంలో పున అటవీకరణ బాధ్యత చేపట్టాలన్నారు. దీంతో పాటు ప్రభావిత గ్రామాల నివాస్తులకు పునరావాస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. నిర్మాణ దశలోనూ, పూర్తయిన తర్వాత ఎక్స్ ప్రెస్ వే వల్ల అడవులు, ప్రకృతిపై పడే ప్రభావాన్ని నిరంతరం పరిరక్షిస్తూ అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# ఆగస్టులో తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి గ్రూప్ ఆలయాలలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయం....** ఆగస్టు 01, 15, 22, 29వ తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చిపై అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆగస్టు 8న ఉదయం 10 గంటలకు తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం. సాయంత్రం 6 గంటలకు స్వర్ణ రథోత్సవం.



**సుందరరాజ స్వామి ఆలయంలో....** ఆగస్టు 13న ఉత్తర భద్ర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గం.లకు స్వామివారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి అనుగ్రహించనున్నారు.

**బలరామ కృష్ణ స్వామి వారి ఆలయంలో...** ఆగస్టు 16న గోకులాష్టమి సందర్భంగా పెద్దశేష వాహనంపై స్వామి వారు కటాక్షించనున్నారు. ఆగస్టు 17న ఉట్లోత్సవం, ఆస్థానం.

**సూర్యనారాయణ స్వామి ఆలయంలో...** ఆగస్టు 26న హస్త నక్షత్రం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు స్వామివారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**తిరుచానూరు శ్రీనివాస ఆలయం...** ఆగస్టు 2, 9, 16, 23, 30 తేదీలలో వేంకటేశ్వరస్వామివారి మూలవర్లకు అభిషేకం.

**ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట...** ఆగస్టు 1, 8, 15, 22, 29వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రాలంకరణ సేవ, అభిషేకం. ఆగస్టు 3, 10, 17, 24, 31వ తేదీలలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారికి ఉదయం 8.15 గంటలకు అభిషేకం.లిఆగస్టు 5న మంగళవారం ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ. ఆగస్టు 9న శ్రవణ నక్షత్రం సందర్భంగా ఉదయం 10.30. గంటలకు కల్యాణోత్సవం. ఆగస్టు 13న ఉదయం 8 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం.

# పేదరిక నిర్మూలనకు కలిసి రండి : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం పి-4 కార్యక్రమంకు సంబంధించి గ్రామ సభల నిర్వహణ, బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక తదతర అంశాలపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సచివాలయంలో 10 మంది మార్గదర్శకులను ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు పి-4పై వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్ణయించబడుతుందని, మార్గదర్శకాలను గుర్తించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పి4 బంగారు కుటుంబాల కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రవాసాంధ్రులను కూడా



భాగస్వామం చేసుకొని బంగారు కుటుంబాల దత్తత ఎంపిక నమోదు క్షేత్ర స్థాయిలో వేగవంతంగా పూర్తి చేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మార్గదర్శకాలు గుర్తించిన అనంతరం ఒక్కొక్కరు కనీసం పది మందిని దత్తత తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామానికి చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దారులతో పలు పి-4 బంగారు కుటుంబాలపై ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్లు కూడా బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బంగారు కుటుంబాల మార్గదర్శుల ఎంపికపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఓ, డీఈఓ, ఎంపీడీవోలు, తాసిల్దారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో హెూం మంత్రి అనిత

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర హెూం మంత్రి వంగల పూడి అనిత శనివారం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఆలయ దక్షిణ గోపురం వద్దకు చేరుకున్న మంత్రికి ఆలయ పురోహితులు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధానంలో మంత్రికి స్వామి, అమ్మవార్ల చిత్రపటం, శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేసి, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
| --- | --- |
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

# ప్రశ్నాపత్రాల ముద్రణకు ఫీజు చెల్లించండి

## జిల్లా విద్యాశాఖ స్కూల్ యాజమాన్యాలకు ఆదేశాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సమ్మేటీవ్, ఫార్మేటీవ్ పరీక్షల నిర్వహణకోసం సీబీఏ విధానంలో 1 నుంచి 10తరగతి వరకు ఓఎన్ఆర్ షీటుతో పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు సైతం ప్రభుత్వం పశ్నాపత్రాలను అందించనుంది. ఇందులో భాగంగా ప్రతి ప్రైవేటు పాఠశాల అందుకు సంబంధించిన రుసుము చెల్లించాలని జిల్లా విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులను పీక్కుతింటోంది. 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు రూ.140లు, 6, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూ.160, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు రూ.190 తక్షణం చెల్లించాలని హుకుం జారీ చేసింది. దీంతో ఏడాది లక్షలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను అప్పులు పాలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు కనీసం ప్రశ్నాపత్రాలకు సంబంధించి ఫీజు చెల్లించకుండా తమపై రుద్దుతోందన్నారు.

# ముస్తాబవుతున్న గంగమ్మ గుడి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామంలో నందు నూతనంగా గంగమ్మ గుడి ఆలయపనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రేపు నెల ఆగష్టు 7 వ తేదీ నుండి 9 తేదీ నుండి గంగమ్మ గుడి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట, కుంబాబిషేక వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ నేపథ్యంలో కుంబాబిషేక మహెూత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తారని,ప్రతి ఒక్కరికి అన్నదాన ప్రసాదం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు తెలియచేశారు.



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
| --- | --- |
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్: 9346318232 | ఫోన్ నెంబర్: 6301107116 |

# రైతుల బాధలు పట్టని మోదీ, బాబు ప్రభుత్వాలు.. ఇంకెప్పుడు అన్న దాత సుఖీభవ అమలు?

## - 15 వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు గర్హనీయం

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** కేంద్రం లోని మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రం లోని చంద్ర బాబు ప్రభుత్వానికి రైతుల బాధలు ఏ మాత్రం పట్టడం లేదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. శనివారం తిరుపతి లోమీడియా సమావేశం మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. మిర్చి,పొగాకు,మామిడి,చీనీ,పసుపు ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు.అసలు కొనేవారు లేరు. పంటల బీమా ప్రీమియం పెంచారు.పంటల బీమా పథకం అమలు కావడం లేదు. ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. కాంప్లెస్ ఎరువుల ధరలు అమాంతంగా పెరిగాయి. 50 కేజీల పొటాష్ ధర రూ 1535 నుండి రూ 1800 కు,10-26-26 ధర రూ 1470 నుండి రూ 1800 కు పెరిగింది. అన్న దాత సుఖీ భవ పథకం కింద ప్రతి ఏటా ప్రతి రైతుకూ రూ 20,000 ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయి.అధికారంలోకి వచ్చి 14 నెలలయింది. ఇప్పటివరకు 20 పైసల సాయం చేయలేదు.

**ఆర్థిక సంఘం నిధులు...**

కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులు గత సెప్టెంబర్ నెలలో రూ 989 కోట్లు,డిసెంబర్ లో రూ 1121 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది.10 రోజుల్లో ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయాలి.కానీ 9 నెలలైనా కూటమి ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయలేదు.ఆ నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించింది.నిధులు లేక గ్రామ పంచాయతీలు పారిశుధ్యం,త్రాగు నీటి సరఫరా తదితర విధులు నిర్వహించ లేక పోతున్నాయి. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది కూటమి ప్రభుత్వ వైఖరి అని తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. డబులింజన్ సర్కార్ ట్రబులింజన్ సర్కార్ గా తయారయింది. విభజన చట్టం ప్రకారం కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత. పోలవరం బనక చర్ల రాష్ట్రానికి గుదిబండ అవుతుంది.రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించుతుంది. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. టిడిపి,వైకాపా పార్టీలకు సుపరిపాలన అనే పదానికి అర్థం కూడా తెలియదు.దొందూ దొందే.టీడీపీ, వైకాపాలు రాష్ట్రానికి పట్టిన రాజు కేతువులని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి సిటీ ప్రెసిడెంట్ గౌడ పేరుచిట్టి బాబు, పీసీసీ సెక్రటరీ టి. వెంకట నరసింహులు,య.సి. సెల్ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, చంద్రగిరి ఇంచార్జి లోకేష్ రెడ్డి పాల్గొన్నారు.



## కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

**కుప్పం, మేజర్ న్యూస్:** కూటమి పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం తెలిపారు. కుప్పం మున్సిపాలిటీలో 15 వార్డులో నిర్వహించిన కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పి.ఎస్.మునిరత్నం శనివారం పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరాస్తూ.. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు అని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పి.ఎస్ మునిరత్నం హామీ ఇచ్చాను.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇన్చార్జ్ అప్పు, కో క్లస్టర్ తిరుమగల్, టిఎన్ఎస్ఎఫ్ మునేప్ప, మైనార్టీ నాయకులు అన్సర్ బాష, మాగి, మునియప్ప, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

## వృధా ఆశ్రమంలో అల్పాహారం పంపిణీ



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం కందాడు పంచాయతి రాచపాలెం గ్రామంలో స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఫౌండేషన్ వాలంటీర్స్ కీర్తి సహకారంతో ఆదర్శ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ఉదయం అల్పహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ మాట్లాడుతూ ఎవ్వరు ఆకలితో చనిపోకూడదు అనే సంకల్పంతో స్వేచ్ఛ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఇందులో భాగంగా ఈ రోజు ఆదర్శ వృధా ఆశ్రమంలో వృద్ధులకు మానసిక రోజులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్, వాలంటీర్స్ కీర్తి,పుట్టినరోజు జరుపుకుంటున్న సుధాకర్, శైలజ, రాజేష్,పాల్గొన్నారు.

## కూటమి నేతల తాటేకు చప్పుళ్లుకు ఎవరూ బయపడరు

**వాకాడు, మేజర్ న్యూస్:** మీరు ప్రెస్మీట్లు పెట్టి మీ నోటికొచ్చినట్లు అమానుషంగా తిట్టి బెదిరిస్తే బెదిరిపోయేంత నాయకులు ఇక్కడ ఎవ్వరు లేరని వైఎస్సార్సీపీ సీనియర్ నేత కొడవలూరు దామోధర్రెడ్డి కూటమి నేతలకు సూటిగా బదులిచ్చారు. ఈ సందర్భంగా శనివారం జడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణతోపాటు దామోదర్రెడ్డి వాకాడులో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా దామోధర్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వాకాడులో నిర్వహించిన బాబూ షురిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమంలో తామేదో కూటమి నేతలను విమర్శించామన్న అనుమానంతో శుక్రవారం ప్రెస్ వీ ట్ల ద్వారా వైఎస్సార్సీపీనేతలను నీచమైన బాషతో విమర్శించడం కూటమి నేతలకు మంచి పరిణామం కాదన్నారు. మీలాగా మాట్లాడడం నాకు చేతకాక కాదని, అది నా సంస్కారం కాదన్నారు. గూడూరు శాసన సభ్యుడుపై తాను విమర్శలు చేసినట్లు అసత్య ప్రచారాలతో తనపై కూటమి నేతలు చెప్పుకోలేని బూతలతో విమర్శించడం దుర్మార్గమన్నారు. వైఎస్సార్సీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను సూసి మాలో మాకు



చిచ్చు పెట్టే ప్రయత్నాలు కూటమి నేతలు చేస్తు న్నారన్నారు. కొందరు కూటమినేతలు ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులోకి గోడ దూకే సీజన ల్ పాలిటిక్స్ చేస్తారని దామోదర్రెడ్డి విమర్శించారు. అనంతరం వాకాడు జడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ మాట్లాడుతూ వ్యక్తిగత కక్షల్లో భాగంగా కూటమినేత పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి గ్రామాల్లో చిచ్చు పెడుతున్నారన్నారు. పురుషోత్తమరెడ్డి నీవు ఎక్కడ ఉన్నా ఒకరికొరికి తగాదాలు - పెట్టే సంస్కృతి నీదని రామకృష్ణ మండిపడ్డారు. ఇసుక అక్రమార్జనతోపాటు ప్రజా ధనాన్ని దోస కుతినకపోతే నీకు లగ్జరీ లైఫ్ ఎలా వచ్చిందని రామకృష్ణ ప్రశ్నించారు. నీ ఎనకాల ఏమైనా కోట్ల ఆస్తులు ఉన్నాయా.. లేకపోతే కోట్లు వచ్చే కంపెనీలు ఏమైనా ఉన్నాయా.. మరి నీకు డబ్బు ఎలా వస్తుందని, లగ్జరీ కారు, బంగళా ఎలా వచ్చాయో ఆ ట్రిక్ చెబితే మావాళ్లు అందరు ఫాలో అవ తారని రామకృష్ణ విమర్శించారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో నీ సొంత పంచాయితీ జెమిన్ కొత్తపాళాన్ని గెలిపించుకో చూద్దామని రామకృష్ణ సవాల్ విసిరారు.

## శ్రీకాళహస్తి పట్టణం రిపబ్లిక్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రిపబ్లిక్ క్లబ్ కమిటీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా చేయడం జరిగింది. రిపబ్లిక్ క్లబ్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ బి. జె.ప్రసాద్, కార్యదర్శిగా మన్మథ రావు నియమించారు. శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్ ఎన్నికలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ సహాయ సహకారంతో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. రిపబ్లిక్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయని ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తారని జోరుగా ప్రచారం సాగింది. గత నెల రోజులుగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని క్లబ్ సభ్యులు నిర్ణయించారు. రిపబ్లిక్ క్లబ్ ఎన్నికలు అధికారి, మాజీ క్లబ్ అధ్యక్షులు కొండుగారి కృష్ణ కుమార్ క్లబ్ ఎన్నికలు తేదీ ఖరారు చేశారు. రిపబ్లిక్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గం సభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటు కోసం రిపబ్లిక్ క్లబ్ సభ్యులు శ్రీకాళహస్తి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. రిపబ్లిక్ క్లబ్ ఎన్నికలు ఖచ్చితంగా జరుగుతాయని అందరూ భావించారు. క్లబ్ సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కూటమి నేతలు సలహాలు సూచనలు మేరకు నూతన రిపబ్లిక్ క్లబ్ కార్యవర్గాన్ని అందరు ఆమోదంతో నియమించుకోవడానికి అవకాశం కల్పించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ జోక్యం చేసుకుని పోటీలో ఉన్న సభ్యులందురుతో చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో రిపబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులు ఎన్నికలు ఏకగ్రీవంగా చర్చలు కొనసాగాయి. గత ఆరు మాసాలుగా చెలరేగిన ఉత్కంఠకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జోక్యంతో శ్రీకాళహస్తి కూటమి నేతలు, రిపబ్లిక్ క్లబ్ సభ్యులు అందరి ఆమోదంతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ బి. జే. ప్రసాద్, కార్యదర్శిగా మన్మధరావు, కార్యవర్గ సభ్యులగా జి.కృష్ణకుమార్, ఎం.దుర్గాప్రసాద్, వి.నరేంద్రబాబు, పి.రవీంద్రబాబు, పి.బి పార్థసారథి, విమురళి నాయుడు, సి మునికృష్ణారెడ్డి, వివిఎస్ ఎన్ ప్రసాద్, కే.చిరంజీవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## బంగారు కుటుంబాలకు భవిష్యత్తు అందిద్దాం : ఆర్డీఓ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** బంగారు కుటుంబాలకు ఆదరించి భవిష్యత్తును అందిద్దామని తిరుపతి జిల్లా ఆర్డీవో రామ్మోహన్ పిలుపునిచ్చారు శనివారం రామచంద్రపురం మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు పి-4 మార్గదర్శకాలను వివరించారు. రామ చంద్రపురం మండలంలోని సుమారు 1247 బంగారు కుటుంబాలను గుర్తించి నట్లు తెలిపారు. బంగారు కుటుంబాలను ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్‌గా విభజించామ న్నారు. మండలంలోని ఎన్ఆర్ఐలు, ఆశ్రమాలు, నాయకులు బంగారు కుటుంబాలపై ఆసక్తి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసీల్దార్ మధుసూదన్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ అన్వర్ భాష, ఆర్ఐ లక్ష్మీనారాయణ, మండల సర్వే తరుణ్, జూనియర్ అసిస్టెంట్ వంశీ, ఏఓ, చంద్రశేఖర్ రెడ్డి, అమృత, యుగంధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామం లోని 100 బైక్‌ల ర్యాలీలో టిడిపి యువ నాయకుడు దువ్వూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కి భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. కొత్తపాలెం గ్రామంలోని మొదట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేతో జనార్ధన్‌రెడ్డి పూలమాలు వేశారు. కొత్త పాలెం గ్రామంనుండి మహిళలు పూలు చల్లుతూ, హారతులు పట్టుతూ బాణా సంచాలతో మారుమోగించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. మండలంలోని తొలిఅడుగు సుపరిపాలన కార్యక్రమంను ఇంతటి ఘనస్వాగతం నిర్వహించిన దువ్వూరు జనార్ధన్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**పుంగనూరు మేజర్‌న్యూస్:** కోనేటి వద్ద వెలిసియుండు వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం హరహర సుతన్ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్పమాల ధరించి న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి పుంగనూరులోని హరహరసుతన్ అన్న దానం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణమాసం మొదలుకొని 41 రోజులపాటు అయ్యప్ప స్వామి భక్తులకు దాదాపు 500 నుండి 700 మంది వరకు ప్రతిరోజు మధ్యాహ్నం కోనేటి వద్ద వెలిసిన వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.



## తిరుపతి జిల్లా కార్యదర్శిగా జగదాబి మునీశ్వరి

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలం మడిబాక పంచాయతీ, రాజుల పండుగ గ్రామంలో జగదాబి మునీశ్వరిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి. శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ సూచనలతో తిరుపతి జిల్లా నూతన కార్యదర్శిగా జగదాబి మునీశ్వరి నియామకం చేయడం జరిగింది. మునీశ్వరి మహిళమోర్చ ఏర్పేడు మండలం అధ్యక్షులగా మహిళమోర్చ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. మునీశ్వరి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, దేశ పరిరక్షణ, మహిళ సాధికారికత కోసమే పుట్టిన పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో పని చేయడం నాపూర్వ జన్మసుకృతమన్నారు. నాకు జిల్లా కార్యదర్శి పదవి రావడా నికి కృషిచేసిన రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్‌కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలను జగదాబి మునీశ్వరి తెలిపారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పులిచెర్ల మండలం కల్లూరుకు చెందిన మేకల మల్లికార్జున రెడ్డి కుమార్తె శ్రేయ, అన్నమయ్య జిల్లా, సుండుపల్లె మండలం, పొలిమేర పల్లెకు చెందిన పోలిశెట్టి శ్రీనివాసుల రెడ్డి కుమారుడు జగదీశ్వర్ రెడ్డి వివాహం రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీలోని వివిఎంఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప, రొంపిచెర్ల, పులిచెర్ల ఎంపీపీలు చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్సార్సీపీ నాయకులు ఎం ఆర్ సీ రెడ్డి, నాధముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చెంచురెడ్డి, నిరంజన్ రెడ్డి, ఆనంద రెడ్డి, రమణా రెడ్డి, కరీముల్లా, సూర్యనారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, రామ నారాయణ రెడ్డి, మంజూర్, హరిక్రిష్ణా రెడ్డి, మోహన్‌రెడ్డి, బావాజాన్, ఓబులేష్, సుధాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కరుణాకర్, ఐడియా కాలేషా, రాజా సాహెబ్, యశ్వంత్, శివకుమార్‌రెడ్డి, ఖలీల్ పాల్గొన్నారు.



## సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీనే : ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అణగారిన వర్గాలను అక్కున చేర్చుకొని ఆదరించి, వారికి కూడు, గుడ్డ, ఉపాధిని చూపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బడుగు జీవితాలలో వెలుగులు నింపిన సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీయే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆరవ వార్డు, పద్మశాలి పేట ప్రజలను కలిసి గడచిన సంవ త్సర కాలంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలియపరచి, స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందకుండా, వివక్షతకు గురైన వారికి అండగా నిలిచి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సియం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్‌కి, లోకేష్ బాబుకి, శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ప్రజలు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ బాబు తమ బాగోగులు చూసుకుంటూ జనరంజకంగా పరిపాలిస్తున్నాడు అని, సుధీర్ రెడ్డి మరో ముప్పై సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఇదే విధంగా సేవలందించాలని ప్రజలు ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధా చారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం. అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు, వీరాస్వామి, నాగరాజమ్మ, మైనారిటీ విభాగం నాయకుడు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## శనీశ్వర స్వామికి తైలాభిషేకం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామి వారికి శనివారం విశేష తైలాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారికి వివిధ అభిషేకాలు అనంతరం తైలాభిషేకం జరిపారు. పుష్పమాలికలతో ప్రత్యేక అలంకరణలు చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రైవేటు సంస్థలకు ఆర్టీసీ స్థలాలా

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రైవేటు సంస్థలకు ఆర్టీసీ స్థలాలను



కేటాయించడంపై కుప్పం డిపో పరిధిలోని ఎన్ఎంయు ఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వారు శనివారం డిపో ద్వారం ఎదురుగా ఎర్ర బ్యాడ్జీలను ధరించి నిరసించారు. అనంతరం ఎన్ ఎం యు ఏ కుప్పం డిపో అధ్యక్షులు యస్.మునస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ యం.జి.ప్రసాద్ కుమార్, డిపో కార్యదర్శి ఈ.జయపాల్‌లు మాట్లాడుతూ లులు సంస్థకు విజయవాడ, గవర్నర్ పేట్-1, పాత బస్టాండ్ స్థలాలను కేటాయించడం దారుణమన్నారు. ఆర్టీసీ స్థలాల ను సంస్థ అభివృద్ధికి ఉపయోగించాలని సూచిస్తూ, లులు సంస్థకు ఆర్టీసీ స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రహంతుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.గణేష్, డిపో సంయుక్త కార్యదర్శి జి.మునెప్ప, గ్యారేజ్ అధ్యక్షులు కె.దిలీప్‌కుమార్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ వి.జయశంకర్, గ్యారేజ్ కార్యదర్శి యు.మొగిలీశ్వర్, అరుణ్ పాల్గొన్నారు.

## పాడి పశువులను అభివృద్ధి చేసుకుంటే అధిక లాభాలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం



అని రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తా మన్నారు. గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు,లేగదూడలు అందాల పోటీ నిర్వహించటం మంచి శుభపరిణామం అని ప్రతి రైతు వ్యవసాయంతో పాటు కనీసం రెండు గేదెలను పెంచుకోవాలి,కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడుతుందని రాష్ట్రీయగోకుల మిషన్ సౌజన్యంతో అమలుచేస్తున్న పెయ్య దూడల ఉత్పత్తి పథకం ద్వారా పాల దిగుబడులు పెరిగి, రైతులు అర్థికాభివృద్ధి చెందుతారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య తెలిపారు. ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో పశువైద్య శిబిరం మరియు లేగదూడలు అందాల పోటీలను వైద్యులతో కలిసి సంయుక్తంగా ప్రారంభించి,లేగ దూడల జాతి,తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతం లేగ దూడలు,ఆవు పెయ్యలు అందాల పోటీలలో గెలిచిన మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులుగా ట్రోఫీలు, మందులు కిట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆయా రైతులకు అందించి అభినందించారు. రైతులకు అదనపు ఆదాయం ఇచ్చేది పాడి పశువులని, పాడి పశువుల కొను గోలుకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్న దన్నారు. దేశంలో మన రాష్ట్రం అన్ని రంగాలను అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరాను అరికట్టాల్సిన బాధ్యత అందరిదీ : ఎక్సైజ్ సిఐ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పిస్తూ శనివారం రేణిగుంట రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ కూడలి పరిసర ప్రాంతంలో తిరుపతి రూరల్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఈ.నరసానాయుడు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్యాక్సీ డ్రైవర్లకు స్థానికులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎక్సైజ్ సీఐ ఈ.నరసానాయుడు మాట్లాడుతూ ఒడిశా నుండి ఇతర రాష్ట్రాల నుండి రైలులో గంజాయిని తీసుకొని వచ్చి తిరుపతిలో సప్లై చేస్తున్నట్టు సమాచారం ఉన్ననేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 9440902543 నెంబర్‌కి గాని లేదా 14405 అను ఎక్సైజ్ టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి సంచారం అందించాలని అలాగే సంచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఆరోగ్యానికి చాలా హానికరమని వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేసి, వాటి జోలికి పోవద్దని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.అంజలి ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులపై బోధనేతర పనులభారం తగ్గించాలి

## నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలి




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం తగ్గించాలని యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జి వి రమణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నది, ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయి. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నది. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి,ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారు. యాప్ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారు. బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదు. వేలాది పాఠశాలలు సింగిల్ టీచర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయి. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉంది. మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయి. ప్రతీ పని అర్జంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యాయులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో మా యొక్క నిరసన రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట చేపట్టం జరుగుతున్నది. కాబట్టి మా ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము. లేని పక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేయగలవారము అని తెలియజేస్తూ ఈ నిరసన కార్యక్రమం లో యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్, సహధ్యక్షులు కె. రెడ్డెప్ప నాయుడు, ఎస్. రెహానా బేగం, కోశాధికారి కె. ప్రసన్న కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్సులు సీపీ ప్రకాష్, ఏకాంబరం, పార్థసారథి, పంటపల్లి సురేష్, శశికుమార్, సాధన కుమార్, వంశీ కృష్ణ, శేఖర్,, రాజేష్ కుమార్, నాగరాజ, రాఘవుల నాయుడు, జయచంద్ర రెడ్డి, చిరంజీవి, పెద్దబ్బరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విక్రుతిమాల గ్రామంలో సుపరిపాలనపై కరపత్రాలు పంపిణీ

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు. తెలుగు యువత అధ్యక్షులు పూల హేమాక్షి, రెడ్డివారి గురువారెడ్డి. పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు. బాబునా యుడు, శివశంకర్ రెడ్డి,మురళిరెడ్డి, మునిరత్నం, రామచంద్రయ్య, మునిక్రిష్ణయ్య, చలపతి, రాధా, సీతారా మయ్య, చంగలరాయులు, మణి, మురళి, శివయ్య, డీలర్ జనార్దన్, ప్రకాష్, యుగంధర్, మునేంద్ర, హరిముని, ప్రభు, గిరి, చంగలరాయులు, చిరంజీవి , సుధాకర్ రెడ్డి ,క్రిష్ణప్ప మొదలియార్ సీతాపతి ఆచారి, చిరంజీవులు నాయుడు, చంద్రారెడ్డి. పూడి మురళి, క్రిష్ణవేణి, హంస మునెయ్య, దొరస్వామి, జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, రాజగోపాల్, మునెయ్య, ఉమాశంకర్, సుబ్బు యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వికృతమాల పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్కే రెడ్డికి రాష్ట్రీయ పురస్కార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి రాష్ట్రీయ పురస్కార్–2025 అవార్డు వరించింది. హైదరాబాద్ శ్రీత్యాగరాయ గానసభ వేదికగా ఢిల్లీ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విద్యారంగంలో విశిష్ట సేవ చేసిన వారికి ప్రధానం చేసే "రాష్ట్రీయ పురస్కార్–2025' అవార్డును ఈ ఏడాది ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి అందుకున్నారు. ఈ అవార్డును శనివారం హైకోర్టు జడ్జి జస్టిస్ టి అమర్నాథ్ గౌడ్, తెలంగాణ మాజీ మంత్రి వేణుగోపాల్ ఆచార్య, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు.





## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏఎన్ఎం మృతి

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎదురుగా కుప్పం–పలమనేరు జాతీయ రహదారిపై ఈనెల16న జరిగిన రోడ్డు ప్రమాదంలో శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ఏఎన్ఎమ్ గా విధులు నిర్వహిస్తున్న రమాదేవికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108ద్వారా కుప్పం పిఇఎస్ ఆసుపత్రికి తరలించారు.ఏఎన్ఎం రమాదేవి పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించారు.ఆమె స్వగ్రామం గట్టూరు గ్రామంలో శనివారం రమాదేవికి అంత్యక్రియలు నిర్వహించారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. శాంతిపురం మండలంలోని సచివాలయ సిబ్బంది, శాంతిపురం, రాళ్ళబూదుగూరు పీహెచ్సీల ఏఎన్ఎంలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## రేపటి నుంచి రెండవ విడత వెబ్ఆప్షన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇంజనీరింగ్ తొలివిడత అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. తొలివిడతలో ఎస్వీయూ పరిధిలో 14,352 మంది విద్యార్థులు సీట్లు సాధించి తమకు కేటాయించి కళాశాలలో ప్రవేశాలు పొందారు. ఇంజనీరింగ్ కౌన్సిలింగ్లో భాగంగా రెండవ విడత సీట్ల కేటాయింపు కోసం వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సోమవారం నుంచి కొనసాగనుంది. మూడు రోజు పాటు కొనసాగనున్న ఈ ప్రక్రియపై ఎటువంటి సందేహాలు ఉన్నా ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఏపీఈఏమ్సెట్–2025 కౌన్సిలింగ్ సెంటర్ నందు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు..

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని మదనపల్లి రోడ్ లోని భారతి పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శనివారంచోటుచేసుకుంది పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు హెడ్ కానిస్టేబుల్ రమేష్ కథనం మేరకు మోదుగులపల్లి పంచాయతీ బడిగీ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కదిరప్ప కుమారుడు అంజప్ప(54) బడిగీరెడ్డి పల్లి నుండి ద్విచక్ర వాహనం లోపుంగునూరుకు వస్తుండగా మదనపల్లి రోడ్ లోని భారతి పెట్రోల్ బంకు వద్ద పెట్రోల్ పట్టుకుని క్రాస్ చేస్తుండగా మంగళం కు చెందిన సురేంద్ర ద్విచక్ర వాహనంలో వచ్చి ఢీకొనడంతో ఆంజప్పకు ఎడమ కాలుకు తీవ్రమైన గాయం కావడంతో స్థానికులు గమనించి పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారని ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రిఫేర్ చేశారన్నారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశామన్నారు.

## విద్యార్థుల తిరుగుబాటుతో దిగివచ్చిన అధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో స్వయం ఆన్లైన్ కోర్సును రద్దు చేసి, మునుపటిలాగే ఇతర విభాగాల్లో ఓపెన్ ఎలక్టివ్ పేపర్ తీసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఈ నెల 22న వందలాది మంది విద్యార్థులతో వర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడించారు. దీంతో విద్యార్థుల తిరుగుబాటుతో వర్సిటీ అధికారులు దిగివచ్చి ఎట్టకేలకు స్వయం కోర్సులను తప్పనిసరి చేయాలనే నిబంధనను విరమించుకున్నారు. వర్సిటీలోని అన్ని విభాగాల్లో ఓపెన్ ఎలెక్టివ్ పేపర్లు అందుబాటులోకి వచ్చాయి. ఏ కోర్సు చేయాలనే నిర్ణయాన్ని విద్యార్థులకే వదిలేశారు. దీంతో స్వయం ఆన్లైన్ కోర్సులు విద్యార్థుల ఆసక్తిని బట్టి ఎంపిక చేసుకునే విధంగా ఐచ్ఛికం చేశారు. ఇది విద్యార్థుల సమిష్టి పోరాటమంతోనే విజయం సాధించామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కోకన్వీనర్ అశోక్ కుమార్, వర్సిటీ కార్యదర్శి వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## ఇంచార్జ్ ఎంఈవోలుగా బాధ్యతలు చేపట్టిన సెల్వ పాండియన్, చంద్రమ్మ

**శాంతిపురం, న్యూస్ న్యూస్:** శాంతిపురం మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారు లుగా ఆర్ కే సెల్వ పాండియన్ ఎంఈఓ 1, ఆర్ చంద్రమ్మ ఎంఈఓ 2 బాధ్యతలు చేపట్టారు.ఆర్ కే సెల్వ పాండియన్ సోమపురం ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఆర్ చంద్రమ్మ దండికుప్పం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరి ఇరువురు శనివారం మండల విద్యాశాఖ కార్యాల యంలో ఇంచార్జ్ ఎంఈవోలు గా బాధ్య తలు చేపట్టారు. వీరికి ఉపాధ్యాయ బృం దం సీఆర్పీలు అభినందనలు తెలిపారు.



## ప్రేక్షకులను కంటతడి పెట్టించిన కర్ణపర్వం

**రామచంద్రపురం, మేజర్న్యూస్:** రామచంద్రపురం మండలంలోని సి.రామాపురం గ్రామంలో శ్రీ మహా భారత ఉత్సవాలలో భాగంగా శనివారం కర్ణపర్వం భక్తు లను కంటతడి పెట్టించింది. కర్ణుడు కౌరవుల పక్షాన యుద్ధానికి చేయడం యుద్ధంలో భూమాత శాపం వలన రథం చక్రాలు భూములకి క్రిందకి పోవడం అనంతరం అర్జునుడు కర్ణుని వధించడం లాంటి సన్నివేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

